# చంప

శ్రీ కృ. రం. నరసింహం.

అసలు ఆమెపేరు యేదో మనకి తెలీదు. ఆమె పెనిమిటి హిందీ వ్యామోహంతోనో మరో కారణంతోనో "ప్యారీ" అని పిలుస్తుంటాడు, అంచేత మనమూ ప్యారీ అనే వాడదాం. ఆమెకి పద్దెనిమిది యేళ్ళుంటాయి. శరీరచ్ఛాయ కాస్త గులాబీ మిశ్రితమైన గేదంగి పూరంగు. దానిమీద గోషా వోసున్నితమైన తెల్లరంగు కోటింగు వేసింది. అవయవాలన్నీ లభ్యమైనవరకు తీర్చి దిద్దినవిధంగా వున్నాయి. ముట్టుకుంటే కందిపొయ్యేలా వుంది శరీరం. ప్రయత్న పూర్వకంగాచేసే మేకప్ అంతా సగం సగం-అంటీ అంటకవుండడం ఆమె సౌందర్యాన్ని శతగుణంగానో, సహస్రగుణంగానో చేస్తూ వుందంటే అతిశయోక్తికాదు.

పుట్టింటినించి ఆమె తెచ్చుకున్న ప్రియ వస్తువుల్లో చాందీ ముఖ్యమైనది. చాందీ అంటే ఆ పావురానికి ఆమె పెట్టుకున్న ముద్దు పేరు. దాని జోడుపక్షి గతించడంవల్ల దానిమీది ప్యారీ ప్రేమ కరుణగా మారింది. యింట్లో యేదైనా పనిచేస్తూవున్నప్పుడూ లేనప్పుడూకూడ అది ఆమెవెంట వుండాలసిందే. ఆమె యెక్కడకూచున్నా అది ఆమెచుట్టూ తిరుగుతూ కేరింతలుకొడుతూ వుండేది. ఆమె తానుతినే ప్రతిపదార్థమూ ముందు దానికి రుచిచూపిగాని తినదు. ఆ యిద్దరి దోస్తీకి రాత్రింబవళ్ళ భేదంలేదు.

తనభార్య అస్తమానం దాంతో పొద్దు పుచ్చుతూ వుండడం యింటియజమాని (అంటే) ఆమె పెనిమిటికి సరిపోకుండా నచ్చింది. రెండుమూడు తడవలు కూకలువే శాడు కూడా. అయినా ఆమె ఆకూకలకి అంత ప్రాధాన్యం యివ్వలా. దాంతో ఆడుకోవటంతోనూ, దాన్ని నిమరడంతోనూ, దాని గుణగణాల్ని గురించి పొరుగింటి అమ్మలక్కలు ఊసుపోక వచ్చినప్పుడు పొగడడంతోనూ గంటలు నిమిషాలుగా జరిగి పోతున్నాయి. ప్యారీకి

పండగ రోజులు వచ్చాయి. వూరంతా విందులతోనూ ఉత్సవాలతోనూ మునిగి తేలుతూంది, యెక్కడచూచినా వింత వింత సామాన్లే! యెందుచూచినా రంగు రంగుల వస్త్రాలే! వొకచోచూచిన కంటితో మరో చోటు చూడ్డానికి ల్లేకుండా వుంది.

ఆ రోజు ముఖ్యమైన పండగ—దసరాకు విజయదశమి వంటిది. గొబ్బి పండక్కి సంక్రాంతి వంటిది. దేవతల్నీ, పితృదేవతల్నీ సర్వవిధాలా తృప్తిపరిచేరోజు. నాస్తికులుసైతం కోటల్లో వోమనిషికి యింత అన్నంపెట్టి ఆత్మతృప్తి పొందే రోజు.

ఆనాడు తన ప్రియతమ స్నేహితురాలి మధ్యనూ, ఆమె భర్తమధ్యనూ నిలబడి, చాంది తనప్రాణాల్ని వొదిలింది. తన రక్తాన్ని ఆస్వాదించి తన ప్యారీనీ—ఆమె భర్తనూ ఆచంద్రార్కంగా రక్షించమని అది భగవంతుణ్ణి ప్రార్థించిందీ లేందీ—ఆ ప్రార్థన్ని విని, దేవుడు తలవూపిందీ లేందీ మనకుతెలీదు యీనాటిగ్గూడా. చాందీ మాత్రం మరి యీ లోకంలోలేదు.

ప్యారీ స్వహస్తాల్తో చాందీ మాంసాన్ని మసాలాతోచేర్చి, వాసన చూచినంతమాత్రాన దేవతనోటా, పితృదేవతలనోటా వూటలూరే విందగా తయారుచేసింది పులావ్. భార్యాభర్తలూ ప్యారీ తమ్ముడూ వొకచోట కూచోని లొట్టలువేస్తూ ఆరగించారు. పండగతిండి యెక్కువై కడుపునొప్పితో విలవిల్లాడుతూ భారంగా విధిలేక వెళ్ళి పోయింది. పాపం యింకసంవత్సరానిగ్గాని రాదు.

తెల్లవారింది. చాందీలేనియిల్లు శూన్యంగా

తెచ్చి నప్పట్నుంచీ యెన్ని బావురుగాండ్ల నోళ్ళనుంచో, యెన్ని డేగలనుంచో, యెన్ని గద్దలనుంచో స్వయంగా ప్రాణం రక్షించింది చాందీని ప్యారీ. యెన్నిగండాల్నో దాటించింది; చివరికి సొంత తమ్ముడుకూడా దాన్నిముట్టుకుంటే వోర్చేదికాదు. అలాంటి స్నేహితురాలు బలవన్మరణం కాదు—కాదు భగవత్ప్రీతికరమైన మరణం పొందింది. యిహ దానికి పునర్జన్మంవుంటదు. ప్యారీ గతాన్ని మరచిపోయ్యే ప్రయత్నంచేసింది. దాన్నిగురించి చింతించడం అపరాధం కాబట్టి ఆమె కుసుమకోమల శరీరంలోవుండే మనస్సు యెన్నో సమాధానాలు 'చెప్పుకొని తృప్తిపడే ప్రయత్నంచేసింది. కాని, దాన్ని తానే స్వయంగా పచనం చెయ్యడం తోచినప్పుడు ఆమె అప్రయత్నంగా కొన్నాళ్ళు వులికిపడుతూకూడ వచ్చింది.

రోజులు గడిచిపోతున్నాయి. వొహనాడు ప్యారీయింట్లో కిటికీలూ గవ్రాలేని నాలుగు గోడలగదిలో కూచోని, ఆగుడ్డివెలుతుర్లో యేదో చదువుకుంటూవుంది. ఆమె తుంటరి తమ్ముడు బడినించి రోజుకుంటూవచ్చాడు. విప్పారిన కళ్ళతోచూస్తూ "అక్కాయీ చెప్పుకోచూదాం నా బలపాలపెట్టెలో యేమున్నాయో?" అంటూ పుస్తకాలసంచీలో నుంచి వోచిన్న కార్డుబోర్డు పెట్టెను తీసి చూపాడు.

"చూడకుండా యెలా చెప్పడం? చూపించు యేమైందీ చెబుతా" అంది ప్యారీ చదివేపుస్తకం మధ్యవ్రేలుంచి మూస్తూ. "ఓహో చూపితే నీవే చెప్పాలాయేం? నాయిన్నకూడా చెబుతుంది" అయితే చెప్పలేక నీవు వోడిపొయ్యావన్నమాట, "యిలా అంటూ నెత్తురుముద్దల్లాటి రెండు పిచ్చుక పిల్లల్ని పెట్టెమూతలాగి చూపుతూ, తాను చేసిన ఘనకార్యానికి గంతులువెయ్యసాగాడు "యే—హే—ఓడిపొయ్యావులే" అని పలు

# లోకచరిత్ర

నీలో యవ్వనం వుంది.
అదే సౌందర్యం, ప్రణయం, శృంగారం!
నీ యవ్వనాన్ని సౌందర్యంగా మార్చెయ్యి
ప్రణయంగా నోటికందించు
శృంగారంతో స్వీకరిస్తాను.

*   *   *

యిప్పుడు నీ సౌందర్యం అయిపోయింది.
నా యవ్వనమూ అయిపోయింది.
నా యవ్వనాన్ని నువ్వు ఖర్చుచేస్కున్నావ్,
నీ సౌందర్యాన్ని నమిలి మింగేశాను.
ఓళ్ళనొకరం పీక్కుతిన్నాం!
అయిపోయింది మనశోభ
అనుపమానం. అద్వితీయం గాంభీర్యం
మన యవ్వనపుశోభ
మిగిలిందే, అదేవనుకున్నావ్?
యిదివర కధరామృతమన్నామే
దాన్ని ఆస్వాదించి, హరించుకోలేక
కడుపులో తుక్కుగా మిగిలిన
నీ సౌందర్యం! అప్పటి నీ కులుకు!!
నీకు మిగిలింది దీనికే కొరగాని
నా మాంసపుముక్కల్లో
అప్పటి నవత్వం
జవత్వపు పటుత్వం!!
అయింది

*   *   *

ఏంచేదాం దేవీ?

గోసుమ్

ఆప్రాణహీనమైన పసికుందుల్ని చూచే సరికి ప్యారీ ప్రాణం చివుక్కుమంది. కోపంతో "యెక్కణ్ణుంచి తెచ్చావు వీట్ని?" అంది. "మాబడి పూరి వసారాలో గూడు పెట్టింది పిట్ట. దానిపిల్లలే యివి" అన్నాడు ఆమెకేసి చూస్తూ కుర్రాడు.

ఆమెకు కోపమూ, విషాదమూ యెక్కువయ్యాయి "యాడవకపొయ్యావూ! అపసి కూనలు నీకేం అపకారం చేశాయీ? పాపం తల్లిదగ్గర్నించి వాట్ని యెడబాపి, చంపావు! దుర్మార్గుడా! దానితల్లి వీటికోసం యెంతగా యేడుస్తుందోకదా? నీ చదువు యేడిచినట్టే వుంది. అయ్యో యింకా యివి కళ్ళయినా తెరవలా! నీకెలా చేతులాడాయిరా వీట్ని చంపి తేవడానికి? వెళ్ళిపో యిక్కణ్ణుంచి. నీ మొహం చూస్తేకూడా పాపం చుట్టుకుంటుంది. వీట్ని చంపినపాపం వూరికే పొనియ్యదులే నిన్ను. కట్టికడుపుతుంది" అనేశింది ప్యారీ.

యింతవరకూ తాజేసిన ఘనకార్యానికి ఆశపడుతున్న కుర్రాడి యీకోపమూ, యీ ఆగ్రహమూ చూచి నిస్తబ్ధుడైపొయ్యాడు. అనుకోనివిధంగా జరిగిన యీ సంఘటన వల్ల వాడు భయపడిపోయ్యాడు. కళ్ళవెంట నీళ్ళుతిరిగాయి. జంకుతూ జంకుతూ "నేను చంపలేదక్కాయ్. పెట్టెలోపెడితే అవే చచ్చాయి" అనగలిగాడు.

"వెధవ — తిరిగి మాట్లాడుతున్నావు. నీవు వాట్ని గూట్లోనుంచి తీసి పెట్టెలోపెట్టక పోతే యెందుకుచస్తాయి? పాపం చుట్టుకుంటుందిలే నిన్ను" అని తీక్ష్ణంగా అంది ప్యారీ.

కుర్రాడికి ఆభయంతోనే కొంచెం కోపం కూడావొచ్చింది. ఏమి చెయ్యడానికీ తోచాలా. తనసోదరి యింతగా తన్ను తుస్కారించడం యెన్నడూ వాడు చూళ్ళా. మెల్లిగా బైటివాకటివేపు వెళుతూ "ఔను పాపం — ఆవాళ యింట్లో పెంచుకున్న చాందీని చంపి వొండుకొని తించే పాపం లేదూ—చెయ్యాలేదు. వొట్టినే పట్టుకొస్తేనే పాపం వొస్తుందంట" అని గొణిగాడు.

యీమాట ప్యారీచెవులోపడ్డది. ఆమె చేతులోని పుస్తకం అప్రయత్నంగా జారి కిందపడిపోయింది. మొహంమీది కోపం మాయమైపోయింది "పాపం ఆవాళ పెంచుకున్న చాందీని చంపి, వొండుకొని తించే పాపంరాదు," అని అదేపనిగా తనచెవులో యెవరో అంటున్నట్లు తోచసాగింది ఆమెకు. కళ్ళుమూసుకుంది. ఆ మొహంమీద ఆ కాంతీ—ఆ సంపూర్ణతా — లుప్తమైపొయ్యాయి. ఆమె మనస్సులో యెలాంటి కల్లోలం జరుగుతుందో మనకితెలీదు. కూచున్నచోటనే ఆమె వొకసారి తల ముందుకువంచి, తిరిగి మెల్లిగా యెత్తింది. కళ్ళు కూడా మెల్లిగా విచ్చుకున్నాయి. ఆకళ్ళల్లో మునపటి సౌందర్యస్థానంలో శోకం గూడు కట్టుకుంది, ఆకళ్ళలోంచి బొటబొట అశ్రుబిందువులు రాలసాగాయి. అవి ఆ గులాబీ రంగు చెక్కిళ్ళమీదుగా జారి, పమిటలో